విజయం
అక్షర సమరానికి నాంది..
https://vijayamdaily.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12
సోమవారం సెప్టెంబర్ 18-2023
https://vijayamdaily.com



# బీఆర్ఎస్‌ను తరిమికొడుతాం.. రాహుల్





- కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరు
- ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రకటించిన రాహుల్ గాంధీ
- క్యాబినెట్ ప్రమాణస్వీకారం రోజునే 6స్కీమ్ లు అమలు చేస్తాం
- తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ: రాహుల్
- తెలంగాణ భవిష్యత్ మార్చేది సోనియాగాంధీ
- కాంగ్రెస్ మాట ఇస్తే తప్పుకునే ప్రసక్తే లేదు
- నరేంద్రమోడీని ప్రశ్నిస్తే కేసులే: రాహుల్
- తుక్కగూడ విజయభేరి సభలో రాహుల్ గాంధీ

(హైదరాబాద్- విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని, ప్రజలందరు బీఆర్ఎస్ పార్టీని తరిమికొడుతున్నారని, కాంగ్రెస్‌ను ఎవరు ఆపలేరని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జోస్యం చెప్పారు. హైదరాబాద్‌లోని తుక్కగూడెలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రాహుల్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఎవరు ఆపలేరని, ఈ ప్రభుత్వం మారబోతుందని, బీజేపీ, ఎంఐఎం రక్షించుకున్న తెలంగాణ ప్రజలు తరిమికొట్టబోతున్నరని రాహుల్ జోస్యం చెప్పారు. తెలంగాణ ఇస్తామని మాటిచ్చి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని లాభాలు ముఖ్యమంత్రి కుటుంబానికి చెందుతున్నాయని, మేము తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ కుటుంబం కోసం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ లాభాల కోసం చేయలేదని, మీ అస్తులు, మీ సొమ్మును బీఆర్ఎస్ దోచుకున్నదని ఆరోపించారు. కాళ్లేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయలు దోచుకుందన్నారు. దరణి పేరుతో మీ భూములను లాక్కున్నరాని, దళితల నుంచి భూమిని లాక్కున్నరని ఆరోపించారు. రైతుబంధు పేదల కోసం ఉన్నవాళ్ల కోసం పెట్టిన పథకమని విమర్శించారు. పబ్లిక్ కమీషన్ పేపర్ లీక్ లో కీలకంగా ఉన్నారని, 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆరోపించారు. మీ పైసలు, మీ అస్తులు దోపిడి చేసేందుకు బీఆర్ఎస్ దొంగ పథకాలు ప్రవేశపెడుతుందని దుయ్యబట్టారు. అతి కొద్ది రోజుల్లోనే మన ప్రభుత్వం రాబోతుందని, కేసీఆర్ తిన్న మీ పైసలు మీకు ఇవ్వబోతున్నామని రాహుల్ గాంధీ హామినిచ్చారు. కర్నాటక కు వెళ్లి రైతులను, మహిళలను అడగండి.. కాంగ్రెష్ పార్టీ చెప్పిన మాట నిలబెట్టిందో లేదో అని అన్నారు. అక్కడ ప్రజలందరు చెబుతున్నరు.. కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాట నిలబెట్టుకుంది అని అక్కడ ప్రజలు బెబుతారని అన్నారు.

6లో..

# విజయం

అక్షర సమరానికి నాంది..

https://vijayamdaily.com

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

పేజీలు : 12 | సోమవారం సెప్టెంబర్ 18-2023 | https://vijayamdaily.com




## కాంగ్రెస్‌కు అధికారం

# ఖాయం..

- తెలంగాణ విజయభేరి సభలో సోనియా గాంధీ
- ఆరు హామీ పథకాలు ప్రకటించిన సోనియా
- పేద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం
- 500లకే సిలిండర్ సరఫరా
- టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ
- గృహలక్ష్మీ కింద 200 యూనిట్ల కరెంట్ ఉచితం
- ఎస్సీ, ఎస్టీలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం
- ఏకకాలంలో రెండు లక్షల వరకూ రైతు రుణాలను మాఫీ






రంగారెడ్డి,సెప్టెంబర్17(విజయంన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అన్ని వర్గాలకు మేలు జరిగేలా చేయాలనేదే తన స్వప్నం అని ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో నిర్వహించిన తెలంగాణ విజయభేరి సభలో సోనియా గాంధీ పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండాలని పిలుపు ఇచ్చారు. తెలంగాణను తామే ఇచ్చామని, ఇకపై రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తామని సోనియా మాట్లాడారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ కొన్ని గ్యాంరటీలను ప్రకటించారు. ఈ గ్యారంటీ స్కీంలు ప్రకటించడం పట్ల తాను ఎంతో సంతోషంగా ఉన్నానని అన్నారు. మరికొందరు నేతలు మరిన్ని గ్యారంటీ స్కీమ్‌లను ప్రకటించారు.

2లో..



## ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు..

### జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్) జాతీయ సమైక్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం(ఐడీవోసీ)లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, ప్రజలకు సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరించిన అతి తక్కువ కాలంలోనే 77ఏళ్ల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిందన్నారు. జాతీయ సమైక్యత అంటే వివిధ ప్రజల మధ్య వివిధ సంస్కృతిల మధ్య సమైక్యత అని అన్నారు. ప్రజల మధ్య ఐక్యతను కాపాడుతూ ప్రభుత్వ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని,

మిగతా 2లో..

# లంబోదరా..

## నేడు వినాయక చవితి

- నవరాత్రి పూజల అందుకోనున్న విఘ్నేశ్వరుడు
- రెండేళ్ల తరువాత ఉత్సవాలు ప్రారంభం
- నేడు మండపాల్లో కొలువుదీరనున్న ఏకదంతులు
- పెరిగిన ధరలు.. తగ్గిన విగ్రహాల అమ్మకాలు
- ఉత్సహం చూపుతున్న భక్తులు
- వినాయక విగ్రహాలపై పొలిటికల్ జోష్



మిగతా 4లో..

విగ్రహాలను తొలగించే విఘ్నేశ్వర..భక్తుల కోర్కెలు తీర్చే లంబోదరా..మహిమ కలిగిన ముఖ్తేశ్వరా..ముక్తకంఠేశ్వర తనయ, పార్వతి పుత్ర..అందరి కంటే ముందుండే వినాయక.. లంబోదర..ఏకదంతా జయ హెూ..జయహెూ.. అంటూ భక్తులు విఘ్నేశ్వరుడికి పూజలు చేసేందుకు సర్వం సిద్ధమైయ్యారు. వినాయక చవతి పండుగను పురస్కరించుకుని గణేష్ విగ్రహాలను ప్రతిష్టించేందుకు సంసిద్ధమైయ్యారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రుల పాటు పూజలందించేందుకు భక్తులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పాలేరులో బీఎస్పీ జెండా

# ఎగరేస్తాం..



- రాష్ట్రంలో బహుజన రాజ్యం తథ్యం
- మైనింగ్ మాఫియాగా మారిన మంత్రి పువ్వాడ అజయ్
- బహుజనుల భూములు లాక్కుంటే ఉరుకునేది లేదు
- బహుజనులకు 50శాతం సీట్లు కేవలం బీఎస్పీతోనే సాధ్యం
- జిల్లా సరిహద్దు నాయకన్ గూడెం వద్ద ఘన స్వాగతం
- పాలేరు ముఖ్య కార్యకర్తల సమావేశంలో బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్

మిగతా 4లో..

# కాంగ్రెస్‌కు అధికారం ఖాయం



**(మొదటిపేజీ తరువాయి..)**

మహాలక్ష్మీ పథకం కింద పేద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం ఇస్తామని సోనియా గాంధీ ప్రకటించారు. ఇంటి అవసరాల కోసం రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలు అందరికీ ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని అన్నారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటించారు. అంబేద్కర్ అభయ హస్తం పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. ఏకకాలంలో రెండు లక్షల వరకూ రైతు రుణాలను మాఫీ చేస్తామని హామీ



ఇచ్చారు.
ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ.5 లక్షల సాయం,ఉద్యమకారుల కుటుంబాలకు 250 చదరపు గజాల స్థలం కేటాయింపు చేస్తామన్నారు. రైతుభరోసా పథకం కింద రైతులు, కౌలు రైతులకు ఏటా రూ.15 వేల పంట పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం. వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చేలా ప్రణాళిక చేస్తామని అన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి ఫ్యామిలీలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వినియోగించుకొనే వెసులుబాటు విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని అన్నారు. చేయూత పథకం కింద నెలకు వయసు పైబడిన వారికి రూ. 4 వేల చొప్పున పింఛను అందే ఏర్పాటు,రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా వచ్చేలా ప్రణాళిక ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించిన విజయభేరి సభలో ఆ పార్టీ ఆరు గ్యారెంటీ హామీలను ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ హామీలను ప్రకటించారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో అధికారమే టార్గెట్ గా దూసుకెళ్తున్న కాంగ్రెస్ మహిళా ఓటర్లే మెయిన్ టార్గెట్ గా మెజారిటీ హామీలు ప్రకటించినట్లు తెలుస్తోంది.

# ఖమ్మంలో ఘనంగా సంఘీభవ పాదయాత్ర



## రెండు కిలోమీటర్ల పాటు భారీ ప్రదర్శన
## అన్ని పార్టీల నుంచి హాజరైన అభిమానులు

**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)**

మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం నగరంలో సంఘీభావ పాదయాత్రని నిర్వహించారు. తెలుగు యువత ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీగా వేలాధి మంది చంద్రబాబు అభిమానలు తరలివచ్చారు. నినాదాలు చేస్తూ పలుచోట్ల భారీ ప్రదర్శనలు జరిగాయి. తెలంగాణలోని పలు జిల్లాలతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా ఆదివారం అనేకమంది మహిళలు, అభిమానులు వీధిలోకి వచ్చి ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమం అంటూ ఆ అరెస్టును ఖండిస్తున్నట్లు వారు నినదించారు. ఆయనపై కక్ష సాధింపు చర్యలకు దిగకుండా జైలు నుండి విడుదల చేయాలంటూ వారు నినాదాలు చేశారు. సీబీఎన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీలకు అతీతంగా చంద్రబాబు నాయుడుతో అనుబంధం ఉన్నవాళ్లు అభిమానించేవారు అనేకమంది ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.



### బీఆర్ఎస్‌తో పాటు అన్ని పార్టీల నేతల హాజరు

ఖమ్మం నగరంలో జరిగిన సంఘీభావ పాదయాత్రకు అగ్రభాగాన బిఆర్ఎస్ నాయకులు అనేకమంది ముందుండి నడిపించారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రైతుబంధు కమిటీ జిల్లా కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు తో సహా అనేకమంది ప్రస్తుతం బి ఆర్ఎస్ లో పనిచేస్తున్న నాయకులు ఈ ర్యాలీలో కనిపించారు. అంతే కాకుండా టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, ఇతర పార్టీల నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాదయాత్రకు హాజరైయ్యారు. ఇదిలా ఉంటే రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించటమే కాకుండా ఆయనతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. ఆదివారం జరిగిన భారీ ర్యాలీకి సంబంధించి పలువురు ఈ ర్యాలీలో గులాబీ పార్టీ నాయకులు పాల్గొనడం పై పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. పార్టీ వేరైనప్పటికీ తెలుగుదేశం శ్రేణులతో పాటు వేరే పార్టీలో ఉన్న గులాబీ నేతలు సైతం గొంతు కలిపి నిరసనలో పాల్గొనడం పై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఉమ్మడి జిల్లాలోని తెలుగుదేశం సానుభూతిపరులు పార్టీలో ఉన్న సభ్యులు అందరూ టిఆర్ఎస్ నేతలు రాజకీయానికి అతీతంగా చంద్రబాబు కోసం తమకు అండగా నిలిచారని భావిస్తున్నారు. ఇందుకు పువ్వాడ కుటుంబంతో చంద్రబాబు నాయుడుకు ఉన్న అనుబంధం కూడా కారణమై ఉంటుందని కొందరు పేర్కొంటున్నారు.చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం శ్రేణులకు సంఘీభావంగా రాజకీయాలకు అతీతంగా పువ్వాడ అజయ్ కుమార్ నిలిచారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తం మీద చంద్రబాబు నాయుడు అరెస్టుపై అటు ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇటు తెలంగాణలో కూడా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు..





తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఆనాటి పోరాట గుర్తులు నేడు సజీవంగా ఉన్నాయని, నాటి పోరాటానికి ప్రాతినిధ్యం వహించిన మహనీయులను స్మరించుకుందామన్నరు. ఉద్యమాలు చేసి సాధించుకున్న తెలంగాణ.. నేడు దేశనికే ఆదర్శంగా నిలిచిందని, పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమం అందుబాటులో ఉన్నాయన్నారు. తెలంగాణ ఆచరిస్తున్నదే దేశం అనుసరిస్తుంని, ముఖ్యమంత్రి కేసీఅర్ గారు సారథ్యంలో ప్రజల మధ్య ఐక్యతను కాపాడుకుందామన్నరు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో దేశానికే ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం తెలంగాణ ఒక్కటే అన్నారు. అనంతరం కలెక్టరేట్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో జరిగిన భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవ కార్యక్రమం ను మంత్రి పువ్వాడ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా అదనపు జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కలెక్టర్ లు సత్య ప్రసాద్, మధుసుధన్ నాయక్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# అవినీతికి కేరాఫ్ మంత్రి పువ్వాడ

**అజయ్ దోపిడీలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు**

**కవితను కాపాడమని మోడీ దగ్గర మోకరిల్లుతున్న కేసీఆర్**

**బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే.. కాంగ్రెస్ ను జనం నమ్మడం లేదు**

**బహుజనులు ఐక్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది**

**బహుజనులకు రాజ్యాధికారం కావాలంటే బీఎస్పీ గెలవాలి**

**విలేకర్ల సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

(ఖమ్మం ప్రతినిధి-వియం న్యూస్)

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ ఎవరైనా ఉన్నారంటే రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాత్రమేనని, ఆయన్ను ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయించి జైలుకు పంపిస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కనుసన్నల్లోనే మంత్రి పువ్వాడ అజయ్ జిల్లాలో అక్రమ మైనింగ్, గ్రానైట్,ఇసుక,మట్టి తవ్వకాలు జరుపుతూ వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అక్రమంగా దోచిన సొమ్ముతో ఢిల్లీ మద్యం వ్యాపారంలో పెట్టుబడులుగా మార్చారని ఆరోపించారు.లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవితను కాపాడడం కోసమే కేసీఆర్ మోడీ దగ్గర మోకరిల్లుతున్నారని అన్నారు. 75 ఏళ్లుగా బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో కాంగ్రెస్,బీజేపి, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. బీఆర్ఎస్ పార్టీలో 4 శాతం ఉన్న రెడ్లకు 43 అసెంబ్లీ సీట్లు



కేటాయించి, ఒక్క శాతం కూడా లేని వెలమలకు 16 అసెంబ్లీ సీట్లు కేటాయించడాన్ని ఆయన తప్పుబట్టారు.రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ బీసీలకు 60 నుంచి 70 సీట్లు కేటాయిస్తుందని తెలిపారు. దేశంలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు ఏం ఒరగపెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏం సాధించిందని సభ నిర్వహిస్తుందో ప్రజలకు తెలపాలన్నారు. అధికారంలో ఉన్నప్పుడు పేదరికాన్ని నిర్మూలించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఎకరానికి రూ.100 కోట్లకు అమ్ముతుందని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభ సభకు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించి కేసీఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు.పోడు భూములకు పట్టాలివ్వమని అడిగితే ఆదివాసీ రైతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ దేనని విమర్శించారు. పాలేరు జలాశయం ద్వారా నియోజవర్గంలోని సాగు భూములకు నీరందడంలేదన్నారు. జలాశయం ఆయకట్టు కింద ఉన్న వేల ఎకరాలు బీడు భూములుగా మారాయన్నారు.ఎస్సారె-స్పీ కాల్వలు పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే 30 శాతం కమిషన్ తీసుకుని అనర్హులకు దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు పక్కా భవనాలు నిర్మించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సెప్టెంబర్ 17 ను తమ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ పునర్విముక్తి దినంగా జరుపుతున్నట్లు ప్రకటించారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలు నెరవేరలేదన్న ఆయన వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ను గద్దెదింపితేనే పేదలకు నిజమైన విముక్తి లభిస్తుందన్నారు.

### బహుజనుల రాజ్యం రావాలంటే బీఎస్పీని గెలిపించాలి: ప్రవీణ్ కుమార్

తెలంగాణ రాష్ట్రంలో 2 పర్సంట్ ఉన్న వారు రాజ్యాన్ని వేలుతూ తెలంగాణ ప్రజలను ఎక్కువ శాతం ఉన్న కులాలను జీతగాళ్ల కంటే హీనంగా బిచ్చగాళ్లను చేస్తూ పరిపాలన చేస్తున్న ఈ రాష్ట్ర పాలకులను ఓడించాలని, బహుజనులు రాజుల్లా బతకాలంటే బహుజనుల రాజ్యం రావాలని, అది రావాలంటే బీఎస్పీని ప్రజలు గెలిపించాలని కోరారు. అంతకుముందు ఖమ్మం బైపాస్ లోని నాయకన్ గూడెం టోల్ ప్లాజా నుంచి మొదలైన బైక్ ర్యాలీ సుమారు 10 కిలోమీటర్ల పొడవునా కూసుమంచి వరకు సాగింది.ర్యాలీకి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.సభకు పార్టీ ఇంచార్జ్ అల్లిక వెంటేశ్వర్ రావు యాదవ్ అధ్యక్షతగా వహించగా పార్టీ రాష్ట్ర చీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్,రాష్ట్ర కో ఆర్డినేటర్ గొల్ల సతీష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, అధికార ప్రతినిధి డా. సాంబశివ గౌడ్,జిల్లా అధ్యక్షులు బుర్రా ఉపేందర్ సాహూ జిల్లా ఇంఛార్జులు పుల్లయ్య,పి.సి.వీరాస్వామి,,జిల్లా కార్యదర్శి బి.ఉపేందర్,జిల్లా మహిళా కన్వీనర్లు మంజుల,రజినీ,జిల్లా నాయకులు నాగేశ్వర్ రావు,నాగరాజు,శ్రీకాంత్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డతండాలో విజయవంతమైన వైద్యశిబిరం



**భారీగా హాజరైన ప్రజలు**

**ప్రారంభించిన ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఆర్ శ్రీనివాస్**

(కూసుమంచి-విజయంన్యూస్)

కూసుమంచి మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామంలో బానోతు హట్టియా నాయక్ తల్లి బానోతు బుచ్చమ్మ జ్ఞాపకార్థంగా సంస్కృతి చారి ట్రబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత అరోగ్య శిబిరం నిర్వహించి ఉచిత పరీక్ష చేషీ మెడిసిన్ కిట్ అందించడం జరిగింది. ఈ వైద్యశిబిరాన్ని వ్యవస్థాపకుడు ఆర్ శ్రీనివాస్, సర్పంచ్ జర్పుల అనుసూర్య, బీజేపీ నాయకుడు హట్యనాయక్, టీడీపీ నాయకుడు జర్పుల శ్రీనివాస్ నాయక్ తదితరులు ప్రారంభించారు. పదుల సంఖ్యలో వైద్యులు వచ్చి రోగులకు పరీక్షలు చేశారు. ఈ వైద్యశిబిరానికి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్కృతీ చారిటబుల్ వ్యవస్థాపకుడు అర్ శ్రీనివాసన్, అతని బృందం మరియు బానోతు శ్రీనివాస్, బానోతు హాట్టీయా నాయక్, బానోత్ రాంకుమార్, జర్పుల అనుసుర్య శ్రీనివాస్, మరియు ఆశ వర్కర్స్, మండల హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# విజయభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ర్యాలీని ప్రారంభించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

**భారీ కార్ల ర్యాలీతో హైదరాబాద్‌కు వెళ్లిన పొంగులేటి టీమ్**

**5వేలకు పైగా వాహనాలు హైదరాబాద్ కు తరలింపు**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

రంగారెడ్డి జిల్లా తుక్కగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు ఖమ్మం జిల్లాను భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి ఎన్నడు లేని విధంగా వేలాధి మంది తరలివెళ్లడంతో ఆ పార్టీలో జోష్ నింపిందనే చెప్పవచ్చు. ర్యాలీని నాయకన్ గూడెం జిల్లా సరిహద్దు వద్ద జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. పాలేరు నియోజకవర్గం నుంచి రాయల నాగేశ్వరరావు, చరణ్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 500కు పైగా వాహనాల్లో, మధిర నియోజకవర్గంలో మల్లు నందిని ఆధ్వర్యంలో 700 పైగా వాహనాలు, సత్తుపల్లి నియోజకవర్గంలో సంభాని చంద్రశేఖర్, మానవత రాయ్, మట్టా దయానంద్, సుధాకర్ ఆధ్వర్యంలో 600 వాహనాల్లో, వైరా నియోజకవర్గం నుంచి రాందాసునాయక్, బాలాజీ నాయక్, విజయబాయి, రామూర్తి నాయక్ ఆధ్వర్యంలో 400 వాహనాల్లో, ఖమ్మం నియోజకవర్గంలోని జావిద్, మువ్వావిజయ్ బాబు ఆధ్వర్యంలో 650 వాహనాల్లో భారీగా జనం తరలివెళ్లారు. అలాగే శనివారం కాం గ్రెస్ పార్టీలో చేరిన తుమ్మల నాగేశ్వరరావు వర్గీయులు కూడా సుమారు 350 వాహనాల్లో తరలివెళ్లారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఫుల్ జోష్ వచ్చినట్లు కనిపించింది. ఇంత పెద్ద మొత్తం జనం తరలివెళ్లడం ఇదే మొదటి సారి. జిల్లాలో జనబలం కల్గి న నేతలు పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడిందని, అందుకే ఇంత భారీగా జనసమీకరణ జరిగినట్లు చెబుతున్నారు.



# లంబోదరా..

(మొదటిపేజీ తరువాయి..)

**కరుణించే కరుణామయుడను కొలిచేందుకు భక్తులు ఏర్పాట్లు చేశారు. అందుకు గాను మండపాలను సంసిద్ధం చేశారు. ఊరూరా మామిడి తోరణాల కట్టి, షామియానాలతో వేడుకలు నిర్వహించి విఘ్నేశ్వరుడిని మండపాలకు సాధరంగా స్వాగతం పలకనున్నారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు నవరాత్రులు పూజలు చేసేందుకు సిద్ధంగా కాగా, గణనాథుడు కొలువుదీరేందుకు సిద్ధమైయ్యాడు. నేడు వినాయక చవితి సందర్భంగా 'విజయం' పత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం..**

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

విఘ్నాలను దూరం చేసే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.. సోమవారం వైభవంగా జరుపుకుకొనేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులు సిద్ధమయ్యాయి. నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు మండపాలను రంగురంగుల వస్త్రాలు, విద్యుత్ దీపాలతో సినిమా సెట్టింగ్ లను తలపించే రితీలో తీర్చిదద్దారు. ఇప్పటికీ గణనాథుని ప్రతిమలను మండపాలకు తరలించారు. సోమవారం పండుగ నేపథ్యంలో ఆదివారం జిల్లాలోని మార్కెట్లు,సంతల్లో సందడి నెలకొంది. పూజలకు కావాల్సిన ప్రతిమలు, పూజలు, పత్రులు, పండ్లు ఇతర పూజ సామాగ్రి కొనుగోళ్లలో నిమగ్నమైయ్యారు. ఖమ్మం జిల్లా కేంద్రమైన పాటు అన్ని నియోజకవర్గాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో వినాయక చవతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భక్తులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే విభిన్న రూపాల్లో తయారు చేసిన వినాయక విగ్రహాలను కొనుగోలు చేయడంలో భక్తులు నిమగ్నమైయ్యారు. పండుగకు ముందు రోజైన ఆదివారం ఆయా మార్కెట్లు కిక్కిరిసాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద సంఖ్యలో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. అందుకు గాను భక్తులు ప్రత్యేకంగా మండపాలను తయారు చేశారు.





## పెరిగిన వినాయక విగ్రహాల, సరుకుల ధరలు

పెరిగిన నిత్యావసర వస్తుల ధరలతో పాటు వినాయక విగ్రహాల ధరలు పెరిగాయి. గడ్డి రంగులు, ముడి సరుకులు, పీవోపీ తదితర వస్తువుల ధరలు, కూలీ రేట్ల భారీగా పెరగడంతో అదే స్థాయిలో విగ్రహాల ధరలను సైతం అమాంతం పెంచేశారు. విగ్రహాల ధరలను సైతం అమాంతం పెంచేశారు. విగ్రహం అకృతి, సైజును భట్టి ఒక్కో విగ్రహం రూ.60 నుంచి రూ.25వేలు, మరింత పెద్ద విగ్రహాలు రూ.1లక్ష వరకు ధర పలుకుతున్నాయి. అలాగే ముడిసరుకులు, వినాయక పూజ సామాగ్రి సరుకులు ధరలు కూడా భారీగా పెరిగాయి. మార్కెట్ లో గతేడాదికి ఈ ఏడాదికి చాలా తేడా రెట్టింపు ధరలో ఉన్నాయి. అయినప్పటికి భక్తులు తప్పని పరిస్థితుల్లో సామాగ్రిని కొనుగోలు చేస్తున్నారు.

## వినాయక విగ్రహాలపై పొలిటికల్ హస్తం

అతి త్వరలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలను, యువకులను అకట్టుకునేందుకు రాజకీయ నాయకులు, ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఆశావాహులు వినాయక చవితిని అసరాగా చేసుకుంటున్నారు. అందరి మెప్పు పొందేందుకు వినాయక విగ్రహాలను దాతలుగా ప్రకటిస్తున్నారు. వినాయక చవితి వేడుకలను నిర్వహించేందుకు మక్కువ చూపుతున్న యువతను పట్టుకుని వారికి వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి ఉచితంగా అందిస్తున్నారు. అంతే కాకుండా కొంత మంది నాయకులు పూజా సామాగ్రి, అన్నదాన కార్యక్రమాలు చేయిస్తున్నారు. ఇటీవలే రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం నియోజకవర్గంలోని ఎన్ని విగ్రహాలు పెట్టినప్పటికి ఆ విగ్రహాలకు అయ్యే విద్యుత్, పోలీస్ అనుమతుల ఖర్చులను మమత పౌండేషన్ తరుపునా భరిస్తామని ప్రకటించారు. అలాగే ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కూడా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకున్నారు. అశావాహులు విద్యుత్ బిల్లులతో పాటు స్టేజ్, సౌండ్ బాక్స్ లను కూడా ఉచితంగా అందిస్తున్నారు. దీంతో ఈ ఏడాది యువకులు మరిన్ని విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు మక్కువ చూపుతున్నారు.

## మట్టి గణపతిని ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం నగరం 39వ డివిజన్ శ్రీ శివాలయం సెంటర్ మట్టి గణపతి ఉత్సవ సమితి అధ్యక్షుడు దౌలే సాయి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న అధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుడిని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు దర్శించుకున్నారు. అనంతరం పువ్వాడ ఫౌండేషన్ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన విత్తన గణపతి ప్రతిమలను స్థానిక నివాస ప్రజలకు మంత్రి పువ్వాడ పంపిణి చేశారు. మట్టి వినాయకుడిని పూజించాలని కోరారు. కార్యక్రమ ంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మదురి ప్రసాద్, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, గడ్డం త్రిలోక్, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు ఉన్నారు.

# పాలేరులో బీఎస్పీ జెండా ఎగరేస్తాం

(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలో బీఎస్పీ జెండాను ఎగరేస్తామని, అందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని,బహుజన రాజ్యం తేవాలనే ఆలోచనతో ప్రజలు ఓటేయ్యాలని నిర్ణయించుకున్నారని, అధికార పార్టీ ఎంత పైసలిచ్చిన బహుజన పార్టీ గెలవడం ఖాయమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన పాలేరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో అవినీతి అక్రమాలకు టిఆర్ఎస్ పార్టీ నిలయంగా మారిందని, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అవినీతికి ముందంజలో, అభివృద్ధికి ఆమడ దూరంలో ప్రయాణం చేస్తుందని దుయ్యబడ్డారు. దీనిని ప్రజలందరూ గమనిస్తూనే ఆయన చేసే బహిరంగ సభలకు రాకుండా నిరాకరిస్తున్నారని అందుకు నిదర్శనమే మొన్న జరిగిన మహబూబ్నగర్



జిల్లా కొల్లాపూర్ బహిరంగ సభ నిదర్శనం అన్నారు. ఖమ్మం జిల్లాలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మైనింగ్ మాఫియాగా మారి వేల కోట్ల రూపాయలు అక్రమ అర్జన చేస్తున్నారని విమర్శించారు, బీఎస్పీ కార్యకర్తలు సామరస్యంగా రోడ్లపై ధర్నాలు చేస్తుంటే లక్ష కట్టి వారిపై కేసులు బనాయించడం రాష్ట్రంలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర బీఆర్ఎస్ ది అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కందాల అనుచరులు నియోజకవర్గంలో ఖమ్మం రూరల్ మండలంలో ఎంపీపీ భూ దందాలు అక్రమార్చనే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కందాళ ఒక దళిత బందును మూడు నుంచి ఆరుగురికి పంచటం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ డెబ్బై సంవత్సరాల కాలంలో ఏం చేసిందో ఎవరికి తెలియడం లేదని ఈనాటికి దేశంలో రాష్ట్రాలు,జిల్లాలు,గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండి కొట్టుమిట్టాడుతున్నాయని, ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిందేమీ లేదు అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ లకు 50 శాతం సీట్లు ఇస్తామన్నారు. ఆదివాసీలు సాగు



చేసుకుంటున్నా పోడు భూములకు కొన్ని పట్టాలు మాత్రమే ఇచ్చి ఆదివాసీలను ఏడిపిస్తున్నారని,ఇప్పటికైనా వారికి పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలేరు నియోజకవర్గంలో జేఎన్టీయూ కళాశాల శిలాఫలకానికే పరిమితమైందని ఇది చాలా సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ఉత్సవాలు జరుపుకునే ధోరలు పిడిత తాడిత ప్రజానీకాన్ని ఏడిపించిన వారే ఈరోజు తెలంగాణ సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.రానున్న ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం లో బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావుని గెలిపించి తీరాలని,బీసీలు బహుజనులు ఆలోచించుకోవాలని మన రాజ్యాన్ని మనమే పరిపాలించుకోవాలని కోరారు.

## జిల్లా సరిహద్దులో భారీ స్వాగతం

పాలేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఖమ్మం జిల్లా సరిహద్దు నాయికన్ గూడెం వద్ద బీఎస్పీ నాయకులు కార్యకర్తలు బీఎస్పీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకన్ గూడెం పాలేరు, కూసుమంచి బైక్ ర్యాలీతో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంట పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ అల్లిక వెంకటేశ్వరావు,జిల్లా కార్యదర్శి బుర్ర ఉపేందర్ సాహు,పాలేరు కన్వీనర్ ఉప్పళ మంజుల, తిరుమలాయ పాలెం అసెంబ్లీ ఇంచార్జ్ రమేష్, పీక్కు నాయక్, మండల అధ్యక్షుడు సాయి చరణ్, బచ్చలకురి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

## హాజరైన జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజ్, కొండబాల కోటేశ్వరరావు, మేయర్

**ఖమ్మం, సెప్టెంబర్ 17(విజయం న్యూస్):** నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రజలందరికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిసి సంక్షేమ శాఖ ద్వారా చేతి కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశ పెట్టి అమలు



పరుస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మదర్ బి భౌతిక ఖాయానికి నివాళి అర్పించిన భానోత్ మదన్ లాల్

(వైరా-విజయం న్యూస్)

కొనిజర్ల మండల తీగల బంజారా గ్రామంలో షేక్ మదర్ బి అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ లాల్ అక్కడికి మదర్ బి భౌతిక ఖాయంకి నివాళి అర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను మదన్ లాల్ పరామర్శించారు.



## రాయల్ గోపాల్ భౌతిక ఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించిన మదన్ లాల్

(వైరా-విజయం న్యూస్)

వైరా మునిసిపాలిటీ పరిధిలో పల్లిపాడు లో రాయల్ గోపాల్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు బాణోత్ మదన్ లాల్ అక్కడికి వెళ్ళి రాయల్ గోపాల్ భౌతిక ఖాయం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు,అనంతరం రాయల్ గోపాల్ కుటుంబ సభ్యులను మదన్ లాల్ పరామర్శించారు.

# ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ విమోచనం

**ఏన్కూరు, సెప్టెంబర్ 17(మనం న్యూస్):** ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణకు విమోచనమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలం పరిధిలోని తూతక లింగన్నపేట, భగవాన్ నాయక్ తండా, అరికాయలపాడు గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్ల మెడలు వంచి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్య, సాహసాలను కొనియాడారు. అలాంటి త్యాగధనుల త్యాగాలను కాంగ్రెస్, కమ్యూనిస్టులు తెలంగాణ సమాజానికి తెలియకుండా కనుమరుగు చేసారని తెలిపారు. తెలంగాణ వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని మాయమాటలు చెప్పిన కేసీఆర్, అధికారంలోకి వచ్చిన తరువాత కుంటి సాకులు చెపుతున్నాడన్నారు. తెలంగాణ ప్రజలను ఊచకోత కోసిన నిజాం కాంగ్రెస్ మిత్రపక్షాలకు, కేసీఆర్‌కు దేవుడిలా కనిపిస్తున్నాడని



దుయ్యబట్టారు. ఇలాంటి నాయకుల కల్లబొల్లి మాటలను తెలంగాణ ప్రజలు ఇకనైనా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు గుగులోత్ శశికిరణ్, చింతనబోయిన రాందాస్, కార్యదర్శి గుగులోత్ మనోహర్, నాయకులు వజినేపల్లి దర్గయ్య, గుగులోత్ రాములు, ధర్మరాజుల హనుమంతరావు, ఏర్పుల భిక్షం, బగ్రోత్ రాంగోజి, వీరన్న, బాలా తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలి

(వైరా-విజయం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో ఆదూరి ప్రేమ్ కుమార్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ సమావేశంలో ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అధినేత పేదల పాలిటి పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాలు మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాయిఅని, ఇలాంటి మహా నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం మన అదృష్టం, కాబట్టి ప్రతి ఒక్కళ్ళు కారు గుర్తుకు ఓటేయాలని, మాజీ ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థి శ్రీ బానోత్ మదన్ లాల్‌పై నమ్మకం ఉంచి, ఆయనకు టిఆర్ఎస్ టికెట్ ఇవ్వటం చాలా



సంతోషం, కేసీఆర్ నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలని కారు గుర్తుకి ఓటు వేయాలని ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్‌ని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి పుల్లయ్య, అదూరి ఇసాక్, జావేద్, దావులూరి వెంకటేశ్వర్లు, ఎల్లంపల్లి రవి, అదూరి కిరణ్, పోలూరి దుర్గ, నాగరత్నం, మర్తమ్మ, శాహేదా, ఎక్కిరాల మరియమ్మ, శిరీష, శ్రీలత, నిరిష, పద్మ పాల్గొన్నారు.



## మట్టి గణపయ్యలను పూజిద్దాం

**ఏన్కూరు, సెప్టెంబర్ 17(విజయం న్యూస్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపయ్యలను పూజించటం శ్రేయస్కరం. దీనిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి. గత ఏడు సంవత్సరాలుగా పోట్ల రామారావు, సుజాత దంపతులు మట్టి వినాయక విగ్రహాలను సొంతంగా తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. వీరిద్దరూ సైన్స్ ఉపాధ్యాయులు. ప్రతి ఏటా ఇంటి దగ్గరే 250 నుంచి 300 వరకు మట్టి విగ్రహాలను తయారు చేస్తారు. పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి

**ఏన్కూరు సెప్టెంబర్ 17(విజయం న్యూస్):** జిల్లావ్యాప్తంగా ఆదివారం విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మకు విశ్వబ్రాహ్మణులు ప్రత్యేక పూజలు చేశారు. సకల ప్రాణ కోటిని సృష్టించిన సృష్టికర్త విశ్వకర్మ. ప్రతి ఏటా సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం ఆనవాయితిగా వస్తున్నది. జిల్లా కేంద్రమైన ఖమ్మం తోపాటు అన్ని మండల కేంద్రాల్లో విశ్వకర్మ జయంతిని ఘనంగా జరిపారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



## ప్రశాంతంగా గణపతి నవరాత్రులు కలుపుకోవాలి

### ప్రతి గణపతి మండపం వద్ద రాత్రి పూట నిర్వాహకులు ఉండాలి ఏసై మేడ ప్రసాద్

(వైరా-విజయం న్యూస్)

గణపతి నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వైరా ఎస్సై మేడ ప్రసాద్ ఆదివారం వైరా పోలీస్ స్టేషన్ నందు గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసిన నిర్వహణ కమిటీలతో ఎస్ఐ మేడా ప్రసాద్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా గణపతి నవరాత్రులు జరిగే అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ,అదేవిధంగా ప్రతి గణేష్ మండపం వద్ద రాత్రిపూట నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తులు అనుమానస్పదంగా మండపాల వద్ద కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇయాలన్నారు, అదేవిధంగా వినాయక విగ్రహం ఏర్పాటు వద్ద విద్యుత్ అనుమతులు తో పాటు అన్ని అనుమతులు సక్రమంగా ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు గణపతి విగ్రహాల కమిటీ నిర్వాకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను తరిమికొడతాం: రాహుల్

(మొదటిపేజీ తరువాయి..)

**కాంగ్రెస్ పార్టీ మోసాలు చేసే పథకాలను ప్రవేశపెట్టదని, అది సీఎం కేసీఆర్ కే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందంటే కచ్చితంగా చేసి తీరుతామని, చేయలేక ప్రజలకు క్షమాపణ చెప్పబోమని అన్నారు. అమలు కానీ పథకాల జోలికి పోయేది లేదని, ప్రజలకు న్యాయం చేసే అమలుకు వీలు ఉన్న పథకాలను మాత్రమే ప్రకటిస్తామని, ప్రకటించిన తరువాత వెనకడుగు వేసేదే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వండి అని కోరారు.**

### బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల ఆత్మ ఒక్కటే: రాహుల్

బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీల ఆత్మ ఒక్కటేనని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తెలంగాణంలో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ కొట్లాడటం లేదని, బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం లపై కాంగ్రెస్ పోరాటం చేస్తున్నామని అన్నారు. వేరువేరు పార్టీలుగా కనిపిస్తాయే.. కానీ ఆ మూడు పార్టీలు ఆత్మ ఒక్కటేనని స్పష్టం చేశారు. నేను పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలను చూశాను, పార్లమెంట్ లో బీజేపీకి అవసరం ఉన్నప్పుడల్లా బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు పలికారని తెలిపారు. నరేంద్ర మోడీ వెంట బీఆర్ఎస్ ఎంపీలు నడుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో, ఆ తరువాత జరిగిన జీఎస్టీ బిల్లు విషయంలో బీజేపీ పార్టీకి బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. ఎప్పుడు బీజేపీకి అవసరం పడితే అప్పుడు బీఆర్ఎస్ బీజేపీకి మద్దతు గా నిలబడతున్నారని స్పష్టం చేశారు. అంతే కాదు ఈ రోజు హైదరాబాద్ లో జరిగే మన మీటింగ్ ను ముగ్గురికి ముగ్గురు ఆ మూడు పార్టీలు మీటింగ్ పెట్టుకున్నారని, మనల్ని డిస్టబ్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కానీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది.. ఏ శక్తి కాంగ్రెస్ ను అడ్డుకోలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది..కాంగ్రెస్ కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇంకో విషయం గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతిపక్షాల నాయకులపై ఏదో ఒక కేసు ఉందని, ఈడీ, సీబీఐ, ఇన్ కమ్ ట్యాక్స్ ఇలాంటి అనేక శాఖలతో ప్రతిపక్ష నేతలపై కేసులు పెట్టించారని గుర్తు చేశారు. తెలంగాణ సీఎం కేసీఆర్ పై ఒక్క కేసు లేదు. ఎంఐఎం నాయకులపై ఎలాంటి కేసులేవని ఆరోపించారు. కేవలం ప్రతిపక్ష నాయకులపై కేసు పెట్టారని, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఏఐఎం పార్టీ అదినేత అసదుద్దిన్ పై కేసులు లేకపోవడానికి గల కారణలేంటో తెలుసా..? అని ప్రశ్నించారు. వారిద్దరు బీజేపీ పార్టీ తానుపార్టీలు, తందాన పార్టీలు కాబట్టి వారిపై కేసులు లేవని రాహుల్ గాంధీ విమర్శించారు.

### నరేంద్రమోడీని ప్రశ్నిస్తే కేసులే: రాహుల్

దేశ ప్రధాని నరేంద్రమోడీని ఎక్కడైనా ప్రశ్నిస్తే కచ్చితంగా వాళ్లపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయిస్తున్నారని, పార్లమెంట్ లో నేను ప్రశ్నించినందుకే అక్రమ కేసును బనాయించి బయటకు నెట్టేశారని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నరేంద్రమోడీ దేశ సంపదను ఆధాని, అంబానిలకు కట్టబెడుతున్నారని, వ్యాపారాలతో లాభం చేకూరుస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. అధానికి ప్రతి వ్యాపారం ద్వారా లాభం చేకూరుస్తున్నారని, నరేంద్రమోదీ చేయబట్టి ప్రపంచంలోనే అధాని నెంబర్ వన్ దనవంతుడైయ్యాడని పేర్కొన్నారు. నేను పార్లమెంట్ లో మోడీ, అధాని గురించి మాట్లాడితే స్విచ్ బంద్ చేశారని.. పార్లమెంట్ నుంచి బయటకు నెట్టేశారని ఆరోపించారు. అయినప్పటికి బయట ఉండి నరేంద్రమోడీ, అధాని అస్తులపై, వారిద్దరి స్నేహంపై ప్రశ్నించానని అని అన్నారు. ప్రభుత్వం మారిన తరువాత వారిద్దరిది ఏరకమైన దోస్తినో తెలుస్తామన్నారు. నరేంద్రమోడీ ని ఎవరైనా ప్రశ్నిస్తే ఇన్ కమ్ ట్యాక్స్, సీఐడీ, ఈడీల దాడులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని,అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. తనపై కూడా అనేక కేసులు పెట్టే ప్రయత్నం చేశారని, ఒక్క కేసు కూడా నిలబడదన్నారు. దేశ వ్యాప్తంగా అందరు ప్రశ్నిస్తుంటే అందులో తెలంగాణ ముఖ్యమంత్రి కూడా నరేంద్రమోడీని ప్రశ్నించారని తెలిపారు. కానీ దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్న నరేంద్రమోడీ సీఎం కేసీఆర్ పై, అసదుద్దీన్ పై కేసులు నమోదు కావని అన్నారు. ఎందుకంటే నరేంద్రమోడీ, కేసీఆర్ కు ఒప్పందం ఉందని దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ పెద్ద ఎత్తున కరెప్షన్ కు పాలుపడుతుంటే నరేంద్రమోడీ, కేసీఆర్ కరప్షన్ గురించి మాట్లాడరని,కనీసం చర్యలు తీసుకోరని ఆరోపించారు. ఎందుకంటే నరేంద్రమోడీ, కేసీఆర్ మద్దతు దారని ముందే తెలుసుకాబట్టి చర్యలు తీసుకోరని, వ్యతిరేకంగా మాట్లాడరని అన్నారు. అంతే కాకుండా బీజేపీకి మద్దతుదారైన ఎంఐఎం పార్టీ కాంగ్రెస్ పార్టీని డిస్టబ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని, అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చేందుకు డిస్టబ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు పార్టనర్స్ అనే విషయాన్ని దేశ, రాష్ట్ర ప్రజలందరు గుర్తు చేసుకోవాలన్నారు. అలాగే

బీజేపీ సమాజంలో విద్వేషం రెచ్చగొడితే, కాంగ్రెస్ పార్టీ అందరికి ప్రేమను పంచుతుందని, నేను చాలా సార్లు చెప్పాననని అన్నారు. ..విద్వేషం కాదు ప్రేమేతో ఉండాలని.. ఆ ప్రేమ దుకాణాన్ని కాంగ్రెస్ పార్టీ తెరిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు, నిరుపేదలకు,ఆదివాసులకు, వెనకబడిన వారందరికి మద్దతుగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ దర్వాజలు అందరి కోసం తెరిచి ఉంటాయని అన్నారు.



### ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రకటించిన రాహుల్ గాంధీ

తెలంగాణ ప్రజలకు తెలంగాణ తల్లి శుభవార్త చెప్పంది.. తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు స్కీమ్ ను అమలు చేస్తామని, అది కూడా కచ్చితంగా క్యాబినెట్ ప్రమాణ స్వీకారం రోజును అమలు చేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. హైదరాబాద్ నగరంలోని తుక్కగూడ లో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన రాహుల్ గాంధీ అద్భుతంగా మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి శుభవార్త చెబుతున్నామని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారంటీ స్కీమ్ లను కచ్చితంగా అమలు చేస్తున్నామని అన్నారు. సోనియా గాంధీ మాట ఇచ్చారంటే తప్పుకునే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసే రోజున ఈ ఆరు పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు. కర్నాటకలో మాటిచ్చిన పథకాలను క్యాబినెట్ రోజునే అమలు చేశామని, అవసరమైతే కర్నాటక వెళ్లి తెలుసుకోవాలని సూచించారు. అక్కడ ప్రజలందరు కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని చెబుతారని అన్నారు. కర్నాటక తరహాలోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని హామినిచ్చారు. కర్నాటకలో నరేంద్రమోడీ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాల పట్ల ఎద్దేవా చేశారని, వీళ్లు అమలు చేయలేని పథకాలను చెబుతున్నారని విమర్శించారని, కానీ కర్నాటకలో కాంగ్రెస్ ఇచ్చిన ఐదు హామిలను కచ్చితంగా అమలు చేసి చూపిస్తున్నామని తెలిపారు. కర్నాటకలో గ్యారంటీ స్కీమ్ ను క్యాబినెట్ ప్రమాణస్వీకారం రోజునే అమలు చేసిందని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన క్యాబినెట్ ప్రమాణ స్వీకరం రోజునే అమలు చేస్తామని హామినిచ్చారు. అందరు చాలా దూరం ప్రయాణం చేసి వచ్చారు.. అందరికి ధన్యవాదాలు.. జై హిందు.. జై తెలంగాణ అంటూ ముగించారు.

### తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ : రాహుల్

**తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో చాలా పోరాటం జరిగిందన్నారు. యువకులు, కార్మికులు, కర్షకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేశారన్నారు. తెలంగాణ ప్రజల అకాంక్ష కోసం, ఉద్యమ కారుల బలిదానాలను ఆపాలనే ఆలోచనతో 2012న డిసెంబర్ లో సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు మాటిచ్చారని, ఆ మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చాలా కష్టపడ్డారని తెలిపారు. రెండు రాష్ట్రాల్లో పార్టీ దెబ్బతింటుందని తెలిసినప్పటికి సోనియాగాంధీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారని తెలిపారు. సోనియాగాంధీ మాట ఇస్తే నిలబెట్టుకుంటారని, ఎంత కష్టమొచ్చిన సోనియా గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. బలం లేకపోయినప్పటికి మీ అకాంక్ష ,ప్రజల కలను నేరవేర్చిన ఘనత సోనియాగాంధీదేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు, కిసాన్, ప్రజలు, కార్మికుల కోసం, బలహీన వర్గాలు, మహిళల కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశామని అన్నారు. గత తొమ్మిదిన్నర ఏళ్లలో చిన్నచిన్న వ్యాపారుల, మైనార్టీలకు, రైతులకు ఎవరికి న్యాయం జరగలేదు. మేము తెలంగాణ ఇస్తామని మాటిచ్చినం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు.**

### రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లు ఇవ్వే..

**మొదటి పథకం :** తెలంగాణ రాష్టంలో ఇళ్లులేని ప్రతి పేదవాళ్లకు ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి ఇంటికి రూ.5లక్షలు మంజూరు చేస్తామన్నారు.

**రెండవ పథకం:** తెలంగాణ రావడం కోసం పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

**మూడవ పథకం :** మహాలక్ష్మి పథకాన్ని సోనియా గాంధీ ప్రకటించారని, ప్రతి మహిళలకు నెలకు 2500 ఇవ్వబోతున్నామని తెలిపారు. అలాగే ప్రతి కుటుంబానికి రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. అలాగే కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా తెలంగాణలో మహిలళకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం చేస్తామన్నారు.

**నాల్గొవ పథకం :** ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామన్నారు.

**ఐదవ పథకం :** రూ.5లక్షల యువకులకు కోచింగ్ ఫీజు అంతా కాంగ్రెస్ ప్రభుత్వం భరిస్తుంది తెలిపారు.

**ఆరవ పథకం :** నెలకు 4వేల చొప్పన పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కిందా ప్రతి ఒక్క కుటుంబానికి 10లక్షల మంజూరు చేస్తామన్నారు.

రైతు భరోసా పథకం: రైతు భరోసా పథకం కిందా ఏడాదికి ప్రతి ఎకరానికి రూ.15వేల, రైతు కూలీలకు రూ.12వేలు ఇవ్వబోతున్నామని తెలిపారు.